నేడు కాకినాడలో సాయిబాబా సంస్మరణ సభ

ప్రజాశక్తి - కాకినాడ

ఈ నెల 30వ తేదీ సాయంత్రం 5 గంటలకు స్థానిక యుటిఎఫ్ హోంలో ప్రొఫెసర్ జిఎన్.సాయిబాబా సంస్మరణ సభను ప్రజా సంఘాలు, పౌర సంస్థల ఆద్వర్యంలో నిర్వహిస్తున్నట్లు సామాజిక ఉద్యమ నాయకులు అయితాబత్తుల రామేశ్వరరావు, సైన్స్ ఉద్యమ నాయకులు కెఎంఎంఆర్.ప్రసాద్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సభలో ఉభయ గోదావరి జిల్లాల పట్టభద్రుల ఎంఎల్‌సి ఇళ్ళ వెంకటేశ్వరరావు అధ్యక్షతన జరిగే సభలో ఉస్మానియా యూనివర్సిటీ రిటైర్డ్ ప్రొఫెసర్ జి.లక్ష్మణ్ ప్రధాన వక్తగా ఉపన్యాసిస్తారని, అసోసియేట్ ప్రొఫెసర్, సాయిబాబా సోదరుడు ప్రొఫెసర్ జి.రాందేవ్, జన విజ్ఞాన వేదిక రాష్ట్ర గౌరవాధ్యక్షులు డాక్టర్ చెలికాని స్టాలిన్ ప్రసంగిస్తారని తెలిపారు. అందరూ ఆహ్వానితులేనని తెలిపారు.

కష్టాల్లో కాంట్రాక్టు అధ్యాపకులు

- రెగ్యులర్ హామీ నేటికీ గాల్లోనే..
- అధికారుల అలసత్వంతో సాగని ప్రక్రియ
- కూటమి సర్కారుపైనే ఆశలు

ప్రజాశక్తి - కాకినాడ ప్రతినిధి

ఇంటర్ విద్యాబోధనలో కీలకంగా వ్యవహరిస్తున్న కాంట్రాక్టు అధ్యాపకుల కష్టాలు తీరడం లేదు. వైసిపి ప్రభుత్వం వీరిని రెగ్యులర్ చేస్తామని ప్రకటించినప్పటికీ ఉన్నతాధికారుల నిర్లక్ష్యం వలన ప్రక్రియకు ఆటంకాలు ఏర్పడ్డాయి. దీంతో కూటమి సర్కారైనా తమ గోడు వినిపించుకోవాలని అధ్యాపకులు విజ్ఞప్తి చేస్తున్నారు.

ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలో 41 ఇంటర్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలుండగా సుమారు 10 వేలమంది విద్యార్థులు చదువుతున్నారు. 200 మంది రెగ్యులర్ అధ్యాపకులు పని చేస్తుండగా 339 మంది కాంట్రాక్టు అధ్యాపకులు విధుల్లో ఉన్నారు. మ్యాథ్స్, ఫిజిక్స్, కెమిస్ట్రీ, బయాలజీ, జువాలజీ వంటి సబ్జెక్టులను ఇంగ్లీషు మీడియంలో బోధించడం కొంత కష్టతరమవడం, పోస్టులు భర్తీచేయకపోవడంతో ఒప్పంద అధ్యాపకుల ద్వారా ఖాళీ పోస్టులను భర్తీ చేశారు. 2000 సంవత్సరం డిసెంబర్లో 143 జీవో ద్వారా జూనియర్ కళాశాలల అధ్యాపకుల నియామకాలు చేపట్టారు. ఇంటర్మీడియట్‌లో ఒప్పంద అధ్యాపకులు రెగ్యులర్ వారి కంటే ఎక్కువగా ఉన్నారు. వారితో సమానంగా పని చేస్తున్నారు. వేసవిలో విద్యార్థుల అడ్మిషన్ల కోసం ప్రచారం చేయడం, పరీక్షలు నిర్వహించడంతో పాటు జవాబు పత్రాల మూల్యాంకనం, ప్రాక్టికల్ పరీక్షల నిర్వహణ, తరగతులు నిర్వహించడం వంటి కీలక బాధ్యతలన్నీ వీరే పర్యవేక్షిస్తుంటారు.

జీవో 114 ద్వారా రెగ్యులర్ ప్రకటన

జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం 2023 అక్టోబర్ 22న జీవో నెంబరు 114 ను ద్వారా ప్రభుత్వ కళాశాలల్లో పనిచేస్తున్న కాంట్రాక్ట్ అధ్యాపకులను రెగ్యులర్ చేస్తున్నట్లు ప్రకటించడంతో అందరూ తమ బతుకులు మారుతాయని ఆనందించారు. కానీ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వంలో అధికారుల అలసత్వంతో రెగ్యులరైజేషన్ ప్రక్రియ మంద గించడంతోపాటు ఎన్నికల కోడ్ రావడంతో ప్రక్రియ అర్థాంతరంగా ఆగిపోయింది. దీంతో అందరి ఆశలు అడియాశల య్యాయి. ఆ తర్వాత కాంట్రాక్ట్ ఉద్యోగులందరూ అప్పటి సీఎం వద్ద తమ గోడు వెల్లడించగా తర్వాత వచ్చేది మన ప్రభుత్వమే అప్పుడు అందర్నీ రెగ్యులర్ చేస్తామని హామీ ఇచ్చారు. అయితే అనూహ్యంగా ప్రభుత్వం మారడంతో రెగ్యులర్ చేస్తామన్న హామీ అమలు కావడం లేదు. గత ప్రభుత్వం కాంట్రాక్టు ఉద్యోగులకు ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీని నెరవేర్చే నిమిత్తం యాక్ట్ 30 చట్టం చేసి 10,117 మంది కాంట్రాక్టు సర్వీస్ రెగ్యులరైజ్ చేసేందుకు 114 జీవో ప్రభుత్వం విడుదల చేసింది. అందులో భాగంగా మెడికల్ అండ్ హెల్త్, ఫారెస్ట్, సోషల్ వెల్ఫేర్, ట్రైబల్ వెల్ఫేర్, ఇరిగేషన్ తదితర శాఖల్లో పని చేసే 3 వేల మంది కాంట్రాక్టు ఉద్యోగుల సర్వీస్ రెగ్యులరైజ్ చేస్తూ ఉత్తర్వులు విడుదల చేశారు. కాని ఎన్నికల కోడ్ కారణంగా అత్యధిక మంది పని చేస్తున్న జూనియర్, డిగ్రీ, పాలి టెక్నిక్, కాలేజీల్లో పనిచేసే కాంట్రాక్టు ఉద్యోగులకు ఉత్తర్వులు విడుదల చేయడానికి కుదరలేదు. కావున చిట్ట చివరి అంకం వరకూ వచ్చి ఆగి పోయిన తమ రెగ్యులరైజేషన్ ప్రక్రియను పూర్తి చేసి వెంటనే ఉత్తర్వులు విడుదల చేయాలని ప్రభుత్వాన్ని అధ్యాపకులు వేడుకుంటున్నారు.

ప్రభుత్వ కళాశాలల బలోపేతంలో కీలక పాత్ర

2000 సంవత్సరంలో అప్పటి తెలుగుదేశం ప్రభుత్వం హయాంలో కాంట్రాక్ట్ లెక్చరర్లుగా నియమితులై పేద, బడుగు బలహీన వర్గాల విద్యార్థినీ, విద్యార్థులు అధికంగా చదువుకునే ప్రభుత్వ కళాశాలలను బలోపేతం చేయడంలో వీరు కీలకపాత్ర వహిస్తున్నారు. కానీ ఇప్పటివరకూ ఏ విధమైన ఉద్యోగ భద్రత రాకపోవడంతో తీవ్ర నిరాశ, నిస్పృహలకు లోనై పలువురు మృతి చెందిన దాఖలాలు ఉన్నాయి. తమ ఉద్యోగాలు పరిస్థితి తుమ్మితే ఊడిపోయే ముక్కు చందంగా ఉన్నాయని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అరకొర జీతాలతో జీవితం నెట్టుకొచ్చే తమ పరిస్థితి ఏమిటనే బెంగతో గడుపుతున్నారు. నిబంధనల పరిమితిని మించి నాన్ టీచింగ్ వారికి లెక్చరర్లుగా ప్రమోషన్లు ఇవ్వడం వల్ల కొంతమంది ఉద్యోగాలు కోల్పోయే పరిస్థితి ఏర్పడింది. అరకొర వేతనాలతో, ఉద్యోగ భద్రత లేక కుటుంబ భారాన్ని మోయలేక తీవ్రమైన ఆర్థిక మానసిక ఒత్తిడికి లోనై విద్యా బోధన చేస్తున్నారు. ఒకపక్క ఇంటి అద్దె, పిల్లల స్కూల్ ఫీజులు, రోజురోజుకు పెరిగిపోతున్న నిత్యవసర వస్తువుల ధరలు వీరిని మరింత కుంగ దీస్తున్నాయి.

ప్రభుత్వ కళాశాలలను బలోపేతంలో కృషి

ప్రభుత్వ కళాశాలలను బలోపేతం చేయడంలో కాంట్రాక్టు లెక్చరర్ల కృషి ఎంతో ఉంది. ప్రతి సంవత్సరం మండు వేసవిలో ఇంటింటికి వెళ్ళి క్యాంపెయినింగ్ చేసి విద్యార్థుల సంఖ్య పెంచుతున్నాము. ఇప్పటికీ 80 శాతం కళాశాలల్లో నాన్ టీచింగ్ ఉద్యోగులు లేనందున ఆ విధులను మేమే నిర్వర్తిస్తూ విద్యాబోధన చేస్తున్నాము. ఉద్యోగుల రెగ్యులరైజేషన్ కోసం జీవో 114 విడుదల చేశారు. చట్టం 30/2023లోని లోపాలను సవరించి కాంట్రాక్టు లెక్చరర్ల రెగ్యులరైజేషన్ ప్రక్రియ తక్షణం చేపట్టాలి.

డాక్టర్ వి.కనకరాజు, జోనల్ కన్వీనర్, ఎపి గవర్నమెంట్ కాంట్రాక్ట్ ఎంప్లాయిస్ ఫెడరేషన్.

రెగ్యులర్ చేయాలి

గత ప్రభుత్వ హయాంలో ఆగిపోయిన కాంట్రాక్టు ఉద్యోగుల రెగ్యురైజేషన్ తిరిగి కొనసాగించాలి. సాంకేతిక ఇబ్బందులను అధిగమించి అందరికీ న్యాయం చేయాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాము.

మామిడి శ్రీనివాసరావు, కో చైర్మన్, ఎపి గవర్నమెంట్ కాంట్రాక్ట్ ఎంప్లాయిస్ ఫెడరేషన్

సిఐటియు ఆధ్వర్యంలో ధర్నాలో నినాదాలు చేస్తున్న నాయకులు

క్యూబాపై ఆంక్షలు ఎత్తివేయాలి

ప్రజాశక్తి - కాకినాడ

క్యూబా ప్రజలపై అమెరికా పెట్టిన ఆంక్షలను ఎత్తివేయాలని సిఐటియు నాయకులు డిమాండ్ చేశారు. మంగళవారం స్థానిక ఇంద్రపాలెం లాకులు, అంబేద్కర్ విగ్రహం వద్ద సిఐటియు ఆధ్వర్యంలో క్యూబా ప్రజలపై అమెరికా ఆంక్షలు విధించి 66 ఏళ్లు పూర్తవుతున్న సందర్భంగా ఐక్యరాజ్య సమితి తీర్మానం మేరకు అన్ని రకాల ఆంక్షలు ఎత్తివేయాలని డిమాండ్ చేస్తూ ధర్నా జరిగింది. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి చెక్కల రాజ్‌కుమార్, రిటైర్ ఎంప్లాయిస్ అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.సత్తిరాజు, అంబేద్కర్ ఉద్యమ సీనియర్ నాయకులు అయితాబత్తుల రామేశ్వరరావు మాట్లాడారు. 1958లో అమెరికా మద్దతుదారు బటిస్టా నియంతత్వ ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఫెడరల్ క్యాస్ట్రో, చేగువేరా ఆధ్వర్యంలో క్యూబా ప్రజలు ప్రజాస్వామిక విప్లవాన్ని జయప్రదం చేశారని అన్నారు. దానిని అమెరికా పాలకవర్గాలు సహించలేక క్యూబా దేశాన్ని ఒంటరిపాటు చేయాలని అనేక ఆర్థిక ఆంక్షలు విధించిందని తెలిపారు. ప్రపంచ దేశాలకు ప్రజాస్వామ్యంపై నీతులు చెప్పే అమెరికా, క్యూబా ప్రజలు తమ దేశంలో ఏ ప్రభుత్వం ఉండాలో, ఏ విధానాలు ఉండాలో నిర్ణయించుకునే హక్కుని కాదనడానికి అమెరికా పాలకులెవరని ప్రశ్నించారు. అమెరికా విధించిన దుర్మార్గ ఆంక్షలను వల్ల ప్రజలకు అవసరమయ్యే అత్యవసర మందులను, పిల్లలకు కావాల్సిన ఆహారాన్ని సైతం ఇతర దేశాల నుంచి దిగుమతులు చేసుకోలేకపోతుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఎబోలా, కరోనా మహమ్మరుల నుంచి ప్రపంచాన్ని కాపాడటానికి క్యూబా వైద్య బృందాలు చేసిన కృషిని గుర్తు చేశారు. అలీన దేశాలను ఒక్కతాటిపైకి తేవడానికి భారత దేశం క్యూబాతో కలిసి నిర్వహించిన పాత్ర చరిత్రలో నిలిచిపోతుందని కొనియాడారు. క్యూబా ఆంక్షలపై ఈనెల 28, 29 తేదీలలో మరొకసారి ఐక్యరాజ్యసమితిలో చర్చకు వస్తుందని, భారత ప్రజలు క్యూబా ప్రజలకు సంఘీభావంగా నిలవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నగర కన్వీనర్ మలకా రమణ, కో కన్వీనర్ పలివెల వీరబాబు, కెవిపిఎస్ నాయకులు సింహాచలం, ఆశ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షురాలు నర్ల ఈశ్వరి, చెక్కల వేణి, కాకినాడ రూరల్ సిఐటియు కన్వీనర్ టి.రాజా, పంచాయతీ వర్కర్స్ యూనియన్ జిల్లా నాయకులు మెడిశెట్టి వెంకటరమణ, శ్రీనివాస్, రాణి పాల్గొన్నారు.

బాధితులను పరామర్శించిన మంత్రి సుభాష్

ప్రజాశక్తి - కాకినాడ

మండపేట మండలం ఏడిద గ్రామంలో సోమవారం జరిగిన బాణసంచా పేలుడులో గాయ పడిన క్షతగాత్రులను కార్మిక శాఖామంత్రి వాసంశెట్టి సుభాష్ పరామర్శించారు. మంగళవారం కాకినాడ ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న వారిని కలుసుకుని, వారికి అందుతున్న వైద్య సేవలను వైద్యులను అడిగి తెలుసుకున్నారు. ప్రమాదంలో మృతి చెందిన కొల్లు వెంకటకృష్ణ భార్య జయశ్రీని, బోటు ప్రమాదంలో విద్యుత్ షాక్‌తో గాయపడిన మల్లాడి శ్రీనును మంత్రి పరామర్శించి ధైర్యం చెప్పారు. ఈ పర్యటనలో జిజిహెచ్ ఇన్‌ఛార్జ్ సూపరింటెండెంట్ శ్రీనివాసన్, సిఎస్ ఆర్ఎంఒ అనిత, ఇతర వైద్యులు పాల్గొన్నారు.

వైద్యులతో మాట్లాడుతున్న మంత్రి సుభాష్

బకాయి జీతాల కోసం క్లాప్ డ్రైవర్ల ధర్నా

ప్రజాశక్తి - కాకినాడ

మున్సిపల్ కార్యాలయం వద్ద ధర్నా చేస్తున్న క్లాప్ డ్రైవర్లు

క్లాప్ వాహనం డ్రైవర్ల బకాయి జీతాలు చెల్లిం చాలని మంగళవారం మున్సి పల్ ఆఫీస్ వద్ద ధర్నా కార్య క్రమం చేపట్టారు. ఈ ధర్నా లో క్లాప్ వాహన డ్రైవర్స్ యూని యన్ గౌరవాధ్యక్షులు పలివెల వీరబాబు, సిఐటియు నగర కన్వీనర్ మలకా వెంకటరమణ పాల్గొని మాట్లాడారు. పండగ సమయంలో కూడా కార్మికుల కుటుంబాలు పస్తులు ఉండే పరిస్థితిని మున్సిపల్ అధికారులు, కాంట్రాక్టర్ తెచ్చిపెట్టడం దారుణమన్నారు. తమ కుటుంబాన్ని పోషించు కోవడం కోసమే నెలంతా పని చేస్తారని, ఆవిధంగా చేసిన పనికి 3 నెలలుగా జీతాలు చెల్లించక పోవడం ఘోరాతి ఘోరమని అన్నారు. గత మూడు రోజులుగా విధులను బహిష్కరించి వివిధ రూపాల్లో నిరసన వ్యక్తం చేస్తున్న అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించడం సరి కాదన్నారు. మెస్ వర్కర్స్ యూనియన్ నాయకులు కృష్ణ, పంచాయతీ వర్కర్స్ యూనియన్ జిల్లా నాయకులు మేడిశెట్టి వెంకటరమణ క్లాప్ డ్రైవర్ల ధర్నాకు మద్దతు తెలిపారు. ధర్నా శిబిరానికి వచ్చిన ఎంహెచ్ఒ డాక్టర్ పృథ్వీచరణ్ కాంట్రా క్టర్‌తో మాట్లాడి వారం రోజుల్లో జీతాలు ఇచ్చేలా చర్యలు తీసుకుంటామని చెప్పారు. కార్మికుల విధుల బహిష్కరణపై పునరాలోచన చేయాలని కోరారు. అనంతరం యూనియన్ నాయకులు ఇదే అంశంపై చర్చించారు. జీతాలు తమ బ్యాంకు ఖాతాల్లో పడేంత వరకూ ఉద్యమాన్ని కొనసాగిం చాలని నిర్ణయించారు. ఈ కార్యక్రమంలో క్లాప్ డ్రైవర్స్ యూనియన్ నాయకులు సంతోష్, ఇస్మాయిల్, విక్టర్, కొండబాబు, శివశంకర్, గంగాధర్, అరుణ్‌కుమార్, సూరిబాబు, భైరవ స్వామి, దుర్గాప్రసాద్, దుర్గ బాబు పాల్గొన్నారు.

విజిలెన్స్ వాక్‌థాన్

ప్రజాశక్తి - గండేపల్లి

వాక్ థాన్‌లో పాల్గొన్న పవర్ గ్రిడ్ ఉద్యోగులు

సూరంపాలెంలోని పవర్ గ్రిడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో విజిలెన్స్ అవేర్ నెస్ వీక్ -2024 సందర్భంగా ఈ సంస్థ ఉద్యోగులు రామేశ్వరంపేట కూడలి వరకూ వాక్ థాన్ ర్యాలీని నిర్వహించారు. ఈ సందర్భంగా డీజీఎం పవన్‌కుమార్ మాట్లాడుతూ అవినీతి నియంత్రణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని, ఎవరైనా కేంద్ర ప్రభుత్వ అధికారులు అవినీతికి పాల్పడితే 'పిడిపి 'చట్టం ద్వారా సంబంధిత అధికారులకు, విజిలెన్స్ కమిషన్‌కు ఫిర్యాదు చేయవచ్చునని అన్నారు. నాయకంపల్లి జడ్‌పి ఉన్నత పాఠశాలలో నిర్వహించిన వ్యాసరచన పోటీల్లో విజేతలకు ఈ సందర్భంగా బహుమ తులు అందజేశారు. ఈ కార్యక్రమంలో మేనేజర్లు వీరేంద్ర, కోటేశ్వరరావు, మహేష్ పాల్గొన్నారు.

అర్హులందరికీ ఉచిత గ్యాస్ సిలిండర్

ప్రజాశక్తి - కాకినాడ

తెల్ల రేషన్ కార్డు కలిగి ఉండి అర్హులైన లబ్ధిదారు లందరికీ ఏడాదికి మూడు సిలిండర్లు అందించే కార్యక్రమానికి రాష్ట్ర ప్రభుత్వం శ్రీకారం చుట్టిందని జాయింట్ కలెక్టర్ రాహుల్ మీనా చెప్పారు. ప్రతీ 4 నెలలకు ఒకసారి ఈ మూడు సిలిం డర్లను బుక్ చేసుకున్న వారికి ఆ ఏడాదిలో ఇస్తామని వెల్లడిం చారు. మంగళవారం కలెక్టరేట్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. గ్యాస్ బుక్ చేసుకుం టప్పుడు ఏజెన్సీకే ఆ నగదును చెల్లించాలని, ఆ తర్వాత వారి నెంబర్‌కు ఒక మెసేజ్ వస్తుందని పట్టణ ప్రాంతాల్లో ఒక రోజు లోను, గ్రామీణ ప్రాంతాల్లో రెండు రోజుల్లోగా బ్యాంకు ఖాతాలో జమ చేస్తారన్నారు. మంగళవారం నుంచి 31 వరకూ సిలిండర్ పొందే లబ్ధిదారులు ఆ గ్యాస్ ఏజెన్సీల వద్ద బుక్ చేసుకోవా లన్నారు. వచ్చే ఏడాది నాలుగు నెలలకు ఒకసారి చొప్పున మూడు సిలిండర్లను ఇస్తామన్నారు. ఏమైనా సందేహాలు ఉంటే ప్రభుత్వం ఏర్పాటు చేసిన టోల్ ఫ్రీ నెంబర్ 88869 03611 ఫోన్ చేసి తెలుసుకోవాలని కోరారు. ఈ పథకాన్ని వినియోగిం చుకునే వారు వారి సిలిండర్ ను బ్లాక్ మార్కెట్లో అమ్మిన అవతవకలకు పాల్పడిన వారిపై చర్యలు చేపడతామని ఆయన హెచ్చరించారు. ఈ సమావేశంలో డిఎస్ఒ ప్రసాద్ పాల్గొన్నారు.

విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న జాయింట్ కలెక్టర్

తల్లిదండ్రులు, సమాజం గర్వపడేలా రాణించాలి

ప్రజాశక్తి - తాళ్లరేవు

తల్లిదండ్రులతో పాటు సమాజం గర్వపడేలా విద్యార్థులు ఉన్నతంగా రాణించాలని ఒఎన్‌జిసి కాకినాడ అసెట్ ఇడి రత్నేష్‌కుమార్ పిలుపునిచ్చారు. మంగళవారం ఒఎన్‌జిసి షెడ్యూల్డ్ క్యాస్ట్ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో తాళ్లరేవు హైస్కూల్‌లో పలు పాఠశాలల విద్యార్థులకు సైకిళ్ల పంపిణీ చేశారు. తొలుతగా డాక్టర్ బిఆర్.అంబేద్కర్ చిత్రప టానికి ఆయన పూలమాలు వేసి నివాళులర్పించారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ వెనుకబడిన తరగతుల వర్గాలకు చెందిన విద్యార్థులు చదువులో మరింతగా రాణించాలని కోరా రు. తాళ్లరేవు హైస్కూల్లో 46 మందికి, పి.మల్లవరం హైస్కూ ల్‌కు సంబంధించి 21 మందికి సైకిళ్లు అందించారు. అలాగే ముమ్మిడివరం బక్కివారి పేట మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలకు చెందిన 14 మంది విద్యార్థులకు సైకిల్లు అందజేయ నున్నట్లు ఒఎన్‌జిసి విశ్రాంత అధికారి రెడ్డి గిరిబాబు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఒఎన్‌జిసి ప్రతినిధి కళ్యాణ్ చక్రవర్తి, సర్పంచ్ రెడ్డి అరుణ సుహాసినిదేవి, నాయకులు రెడ్డి బాబు, విశ్వజన కళామండలి రాష్ట్ర అధ్యక్షులు వడ్డి ఏడుకొండలు, మండల దళిత యునైటెడ్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు పెయ్యాల రమేష్, సాధ్య ఫౌండేషన్ ప్రతినిధులు, హైస్కూల్ హెచ్ఎం. ఆశాలత, ఉప సర్పంచ్ పంపన రామకృష్ణ, ఎస్ఎం.సి ఛైర్మన్, వైస్ ఛైర్మన్లు పి.శ్రీమన్నారాయణ, తాతారావు, ఉపాధ్యాయులు వాకపల్లి అప్పారావు, ఉంగరాల వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

విద్యార్థునులతో ఒఎన్‌జిసి ఇడి రత్నేష్‌కుమార్

కార్టూ'నిజం'



శ్మశాన వాటిక అభివృద్ధిపై వివక్ష దేనికి..?

ప్రజాశక్తి - సామర్లకోట

సామర్లకోట మున్సిపాలిటీలో సుమారు 5 వార్డుల ప్రజలు వినియోగించే బ్రౌన్ పేట శ్మశాన వాటిక అభివృద్ధిపై అధికారులకు ఎందుకు అంత వివక్ష అని కౌన్సిలర్ పిట్టా సత్తిబాబు అధికారులను నిలదీశారు. మంగళవారం మున్సిపల్ కౌన్సిల్ సాధారణ, అత్యవసర సమావేశాలు స్థానిక మున్సిపల్ కౌన్సిల్ ఛైర్‌పర్సన్ గంగిరెడ్డి అరుణ అధ్యక్షతన జరిగింది. అజెండాలోని క్రైస్తవ శ్మశాన వాటిక అభివృద్ధిపై చర్చించి ఆమోదించినా ఎందుకు ఐదు వార్డుల ప్రజల వినియోగించే శ్మశాన వాటికను అభివృద్ధి చేయడం లేదని కౌన్సిలర్ పిట్టా సత్తిబాబు నిలదీశారు. పట్టణంలో రెండు శ్మశాన వాటికలకు ఒకేసారి తీర్మానాలు చేసి నిధులు కేటాయించగా ఒక శ్మశాన వాటిక కోసమే ఆజెండాలోకి రావడం ఏమిటి అని ఆయన ప్రశ్నించారు. సదరు స్మశాన వాటిక పనులు సత్వరమే చేపట్టాలని మున్సిపల్ చైర్ పర్సన్ గంగిరెడ్డి అరుణకు కౌన్సిలర్ సత్తిబాబు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా కమిషనర్ శ్రీవిద్య మాట్లాడుతూ శ్మశాన వాటిక అభివృద్ధికి టెండర్ పనులు పూర్తయ్యాయని, అయితే కాంట్రాక్టర్ పనులు చేపట్టకపోవడంతో ఇప్పటికే ఒక నోటీసు జారీ చేశామని, రెండో నోటీస్ కూడా జారీ చేసి పనులు చేపట్టకపోతే టెండర్ రద్దుచేసి మళ్లీ పిలుస్తామని వివరించారు. సీనియర్ కౌన్సిలర్ నేతల హరిబాబు మాట్లాడుతూ పట్టణంలో అన్ని వార్డుల్లో లైట్లు నామమాత్రంగా వెలుగుతున్నాయని, 90శాతం లైట్లు వెలుగుతున్నట్లు అధికారులు ప్రకటించడం దారుణ మన్నారు. మున్సిపల్ ఎఇ రమేష్ మాట్లాడుతూ పట్టణంలో సుమారు 2వేలకు పైగా లైట్లు ఉండగా 120 సెట్లు పని చేయడం లేదని, టెండర్ ఖరారు అనంతరం వచ్చే సామాగ్రి ద్వారా 30 రోజుల్లో లైటింగ్ సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ సమావేశంలో ఆవాల లక్ష్మీ నారాయణ, పితాని కృష్ణ, ఆర్ఓ కె.శ్యామల మాట్లాడారు. ఈ సమావేశంలో అన్ని శాఖల అధికారులు పాల్గొన్నారు.

కౌన్సిలర్లకు సమాధానం ఇస్తున్న కమిషనర్ శ్రీవిద్య

తహశీల్దార్‌కు వినతిపత్రం ఇస్తున్న ఎస్ఎఫ్ఐ నాయకులు

సమస్యలపై ఎస్ఎఫ్ఐ వినతి

ప్రజాశక్తి - పెద్దాపురం

విద్యార్థులకు సంబంధించి పెండింగ్లో ఉన్న సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ఎస్ఎఫ్ఐ మండల కమిటీ ఆధ్వర్యంలో మంగళవారం తహశీల్దార్ సిహెచ్,వెంకటలక్ష్మికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ సభ్యుడు గోపాలకృష్ణ, ఎంఆర్ కళాశాల ఎస్ఎఫ్ఐ కమిటీ సభ్యుడు వరప్రసాద్ మాట్లాడుతూ పెండింగ్‌లో ఉన్న విద్యా దీవెన, వసతి దీవెన బకాయిలు రూ.3,480 కోట్లు వెంటనే విడు దల చేయాలని, డిగ్రీలో మేజర్, మైనర్ విధానాన్ని రద్దు చేయా లని, ఇంటర్ విద్యార్థులకు మధ్యాహ్న భోజన పథకం అమలు చేయాలని, సంక్షేమ హాస్టల్స్‌కు సొంత భవనాలు నిర్మించాలని, మెస్‌ఛార్జీలు రూ.3 వేలకు పెంచాలని, యూనివర్సిటీలలో ఖాళీగా ఉన్న అధ్యాపక పోస్టులను భర్తీ చేయాలని, జీవో నెంబర్ 77 ను రద్దుచేసి పీజీ చదివే విద్యార్థులందరికీ ఫీజు రియంబర్స్‌మెంట్ వర్తింపజేయాలని వారు డిమాండ్ చేశారు.

బాక్సింగ్‌లో ఐశ్వర్యకు కాంస్య పతకం

ప్రజాశక్తి - పిఠాపురం

రాష్ట్ర స్థాయి బాక్సింగ్ పోటీలో పట్టణానికి చెందిన జె.ఐశ్వర్య కాంస్య పతకం సాధించిందని కోచ్ పి.లక్ష్మణరావు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈనెల 27 నుంచి 29 వరకూ విజయవాడలో జరిగిన రాష్ట్రస్థాయి అండర్ 19 స్కూల్ గేమ్స్ బాక్సింగ్ 81 కేజీ ఓపెన్ వెయిట్ విభాగంలో కాంస్య పతకం గెలుపొందినట్టు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా ఐశ్వర్యను ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా అండర్ 19 స్కూల్ గేమ్స్ సెక్రెటరి శివరామకృష్ణ అభినందించారు.

కాంస్య పతకం సాధించిన ఐశ్వర్య

బ్రెయిన్ స్ట్రోక్‌పై అవగాహనా ర్యాలీ

ప్రజాశక్తి - కాకినాడ

ప్రపంచ బ్రెయిన్ స్ట్రోక్ డే సందర్భంగా న్యూరోస్టార్ హస్పటల్ ఆధ్వర్యంలో అవగాహన ర్యాలీ జరిగింది. మంగళవారం స్థానిక నాగమల్లి తోట సెంటర్ నుంచి భానుగుడి సెంటర్ వరకూ ర్యాలీ సాగింది. ఈ సందర్భంగా న్యూరో సర్జన్ డాక్టర్ అశోక్‌కుమార్ మాట్లాడుతూ బ్రెయిన్ స్ట్రోక్ అనేవి ఎలా నివారించవచ్చుననే అంశంపై అవగాహన కల్పించేందుకు ఈ ర్యాలీ నిర్వహించినట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో న్యూరో స్టార్ ఎండి జ్యోతుల సతీష్ మరియు న్యూరో స్టార్ డాక్టర్స్ హాస్పిటల్ సిబ్బంది పాల్గొన్నారు.

జనావాసాల మధ్య మద్యం దుకాణాలు సరికాదు

ప్రజాశక్తి - ప్రత్తిపాడు

మండలంలో జనావాసాల మధ్య మద్యం దుకాణాలను ఏర్పాటు చేయడం సరికాదని సిఐటియు మండల ప్రధాన కార్యదర్శి రొంగల ఈశ్వరరావు మంగళవారం ఓ ప్రకటనలో అన్నారు. ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా మండలంలో కొన్ని ప్రాంతాల్లో మద్యం షాపులు ఏర్పాటు చేసేందుకు నిర్వాహకులు ఏర్పాట్లు చేస్తున్నారని అన్నారు. తక్షణమే అటువంటి షాపులను తొలగించేందుకు అధికారులు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

ఉదయం 6 గంటల నుంచే రేషన్

ప్రజాశక్తి - పెద్దాపురం

పట్టణ, మండల పరిధిలో ప్రతీ రోజు ఉదయం 6 గంటల నుంచే రేషన్ సరుకులను పంపిణీ చేయాలని తహశీల్దార్ సిహెచ్.వెంకటలక్ష్మి అన్నారు. మంగళవారం రేషన్ డీలర్లు, ఎండియు వాహనదారులతో రెవెన్యూ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో ఆమె మాట్లాడారు. ప్రతిరోజు కనీసం 150 మందికి రేషన్ సరుకులు పంపిణీ చేయాలన్నారు. బియ్యంతో పాటు ప్రభుత్వం కేటాయించిన కందిపప్పు, పంచదార పంపిణీ జరగాలన్నారు. కందిపప్పు, పంచదార తమకు కేటాయించిన సరుకులను గోదాముల నుంచి సకాలంలో విడిపించుకుని పంపిణీకి సిద్ధంగా ఉంచాలన్నారు. ఈ సమావేశంలో సివిల్ సప్లయిస్ డిప్యూటీ తహశీల్దార్ భారతి, కార్యాలయ సూపరింటెండెంట్ కాంతారావు పాల్గొన్నారు.

నిబంధనల మేరకే బాణసంచా విక్రయాలు

ప్రజాశక్తి - కాజులూరు

నిబంధనలకు లోబడి మాత్రమే బాణాసంచా విక్రయాలు చేయాలని తహశీల్దార్ ఎల్.శివకుమార్ ఆదేశించారు. తెలిపారు. మంగళవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ మండలంలోని బాణసంచా విక్రయాలకు గొల్లపాలెంలో 5, కాజులూరులో 4, దుగ్గుదూరు, కుయ్యేరు, జగన్నాథగిరి గ్రామాల్లో ఒక్కొక్క షాపునకు అనుమతులు ఇవ్వడం జరిగిందని తెలిపారు. లైసెన్సులు లేకుండా ఎవరైనా బాణ సంచా విక్రయాలు జరిపినట్లైతే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. గ్రామానికి దూరంగా దుకాణాలు ఏర్పాటు చేసి విక్రయాలు చేసుకోవాలని, విక్రయ కేంద్రాల వద్ద అగ్నిమాపక శాఖ నిబంధనలకు లోబడి మాత్రమే ఏర్పాట్లు చేసుకోవాలని అదేశించారు.

ఘనంగా నాగబాబు పుట్టినరోజు

ప్రజాశక్తి - జగ్గంపేట

జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొణిదెల నాగబాబు జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. మంగళవారం జనసేన పార్టీ నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ తుమ్మలపల్లి రమేష్ ఆధ్వర్యంలో స్థానిక పాత పోలీస్ స్టేషన్ దగ్గర డొక్కా సీతమ్మ క్యాంటీన్‌లో సుమారు 600 మందికి అన్నదానం కార్యక్రమం నిర్వహించారు. కృష్ణవేణి థియేటర్ వద్ద అభిమానుల నడుమ కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో తుమ్మలపల్లి సాయి గుణశేఖర్, రాజనాల శ్రీను, నరేష్, ఎంపిటిసి సభ్యులు దొడ్డ శ్రీను, మొగిలి గంగాధర్, మాదారపు వీరబాబు పాల్గొన్నారు.

నేరాలు ఘోరాలు

పుష్కర కాలువలో పడి యువకుడు మృతి

ప్రజాశక్తి - గండేపల్లి

మండలంలోని మురారి గ్రామ శివారున ఉన్న పుష్కరకాలంలో సోమవారం రాత్రి ప్రమాదవశాత్తు పడి యువకుడు మృతి చెందాడు. మంగళవారం ఉదయం సమాచారం తెలుసుకున్న పోలీసులు సంఘటన స్థలానికి వెళ్లి కాలువలో పడిన ఇనపాల ధర్మరాజు(30) మృతదేహాన్ని బయటకు తీశారు. సోమవారం రాత్రి పెద్ద చెరువు వద్ద పొలంలోకి వెళ్లేందుకు ఆక్విడెడ్ వాల్ దాటుతుండగా, పుష్కర కాలవలో ప్రమాదవశాత్తు పడిపోయినట్లు గ్రామస్తులు తెలిపారు. సంఘటనా ప్రాంతాన్ని సిఐ వైఆర్‌కె.ప్రసాద్, ఎస్‌ఐ శివనాగు పరిశీలించారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఆసుపత్రికి తరలించినట్లు తెలిపారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్న ఎస్‌ఐ తెలిపారు.

భార్యాభర్తలపై వ్యక్తి దాడి

ప్రజాశక్తి - ఐ.పోలవరం

జి.మూలపొలం గ్రామ పంచాయతీ పరిధిలో ఉన్న యర్రగురువు గ్రామంలో పాతకక్షల నేపథ్యంలో ఒక వ్యక్తి మంగళవారం భార్యాభర్తలపై దాడికి పాల్పడ్డాడు. దీనిపై పోలీసులు తెలిపిన వివరాలు ఇవి.. గతంలో గంజా సత్యనారాయణ, గంజా రాధాకృష్ణ కుటుంబాల మధ్య గతంలో పాత కక్షలు ఉన్నాయి. అయితే మంగళవారం రెండు నివాసాల సరిహద్దులో ఉన్న కొబ్బరి చెట్టు ఆకు గంజా సత్యనారాయణ ఇంటిపై వాలింది. దీంతో రెండు కుటుంబాల వారి మధ్య మాటామాటా పెరిగింది. దీంతో గంజా రాధాకృష్ణ కోపోద్రిక్తుడై అక్కడ ఉన్న గంజా సత్యనారాయణ దంపతులు పై విచక్షణా రహితంగా దాడికి పాల్పడ్డాడు. ఈ ఘటనతో సత్యనారాయణ తీవ్ర గాయాలపాలయ్యాడు. అతని భార్య స్వల్పంగా గాయపడింది. ఈ ఘటనపై స్థానికులు పోలీసులకు సమాచారం ఇచ్చారు. పోలీసులు గాయపడిన భార్యాభర్తలను యానాం ప్రభుత్వాస్పత్రికి తరలించారు. నిందితుడను జి.రాధాకష్ణను అదుపులోకి తీసుకొని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఐ.పోలవరం ఎస్ ఐ నాగార్జున రెడ్డి తెలిపారు.

అక్రమ బాణసంచా నిల్వలపై కేసు నమోదు

ప్రజాశక్తి - మామిడికుదురు

ఒక ఇంటో నిల్వ ఉంచిన అక్రమ బాణాసంచా నిల్వలను మంగళవారం పోలీసులు స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేశారు. పోలీసులు తెలిపిన వివరాలు ఇవి.. మండలంలోని నగరం మొల్లేటి వారి మెరక లో మొల్లేటి మోహన సతీష్ ఇంటిలో ఈ విధమైన జాగ్రత్తలు తీసుకోకుండా, అనుమతులు లేకుండా అక్రమ బాణసంచా నిల్వలు ఉంచారు. నగరం పోలీసులు అక్రమ బాణసంచా నిల్వలపై మంగళవారం దాడి చేశారు. ఈ దాడిలో రూ. 35వేలు విలువగల సరుకు సీజ్ చేసి బాణసంచా నిల్వఉంచిన వ్యక్తిని అరెస్ట్ చేసి కేసు నమోదు చేసినట్లు ఎస్‌ఐ చైతన్య కుమార్ తెలిపారు

వ్యక్తి మృతిపై కేసు నమోదు

ప్రజాశక్తి - పెరవలి

ఘర్షణలో గాయపడిన వ్యక్తి మృతి చెందడంతో, మృతిని తల్లి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశామని నిడవోలు సిఐ తిలక్, ఎస్‌ఐ ఎం.వెంకటేశ్వరరావు తెలిపారు. పెరవలి మండలం కొతపల్లి అగ్రహారం గ్రామానికి చెందిన వరసాల నాగరాజు(40) కుటుంబ తగాదాల నేపథ్యంలో భార్యాపిల్లలకు దూరంగా ఉంటున్నారు. తల్లితో కలిసి జీవిస్తున్నాడు. నాగరాజు, ఏలూరి ప్రసాద్ స్నేహితులు. ఈ నెల 27వ తేదీ మధ్యాహ్నం ఏలూరి ప్రసాద్ నాగరాజు ఇంటికి వచ్చాడు. నాగరాజు జేబులో రూ.300 తీసుకుని వెళ్లిపోయాడు. డబ్బులు విషయమై అడగడానికి గ్రామంలో పంచాయతి చెరువు వద్ద ఉన్న ప్రసాద్ దగ్గరకు నాగరాజు వెళ్లాడు. డబ్బులు విషయమై ఇరువురి మధ్య ఘర్షణ చోటు చేసుకుంది. ప్రసాద్ దాడిలో నాగరాజు తీవ్రంగా గాయపడ్డాడు. వెంటనే స్థానిక ఆర్‌ఎంపి వైద్యుని వద్దకు అతన్ని తీసుకెళ్లారు. 28న పరిస్థితి విషమించడంతో మృతి చెందాడు. నాగరాజు తల్లి వరసాల దానమ్మ ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు.

బాణసంచా సామగ్రి స్వాధీనం

ప్రజాశక్తి - కాజులూరు

అనధికారికంగా నిల్వచేసిన బాణసంచాను స్వాధీనం చేసుకుని ఇద్దరిపై కేసు నమోదు చేసినట్లు గొల్లపాలెం ఎస్‌ఐ మోహన్‌కుమార్ తెలిపారు. మంగళవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ మండలంలోని కోలంక గ్రామంలో రెండు ప్రదేశాల్లో బాణసంచాను నిల్వ చేసినట్లు అందిన సమాచారంతో దాడి చేసి రూ.48,500 విలువ గల బాణసంచాను స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసినట్లు తెలిపారు. బాణాసంచా అనాధికారికంగా ఎక్కడైనా కొనుగోలు అమ్మకాలు జరిగినట్లయితే తమకు సమాచారం ఇవ్వాలని ఆయన కోరారు.

డ్రంక్ అండ్ డ్రైవ్ కేసుల నమోదు

ప్రజాశక్తి - తాళ్లరేవు

కోరంగి పోలీస్ స్టేషన్ వద్ద మంగళవారం రాత్రి నిర్వహించిన డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీల్లో ఐదు కేసులు నమోదు చేసినట్లు కోరంగి ఎస్‌ఐ సత్యనారాయణ తెలిపారు. పట్టుబడిన వారిపై చర్యలు తీసుకున్నట్లు ఆయన అన్నారు. ఈ డ్రైవ్‌లో అడిషనల్ ఎస్‌ఐ సత్యనారాయణ పాల్గొన్నారు.

కార్తీకమాసానికి చురుగ్గా ఏర్పాట్లు

ప్రజాశక్తి - పిఠాపురం

పాదగయ క్షేత్రంలో కార్తీకమాస ఏర్పాట్లు చురుగ్గా సాగుతున్నట్లు ఆలయ నిర్వహణ అధికారి కె జగన్మోహన్ శ్రీనివాస్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. వచ్చే నెల 2వ తేదీ నుంచి డిసెంబర్ 1వ తేది వరకూ కార్తీకమాసం సందర్భంగా భక్తుల సౌకర్యార్థం ఆలయము ఉదయం 4 గంటల నుంచి మధ్యాహ్నం ఒకటిన్నర గంటల వరకూ, సాయంత్రం 4 గంటల నుంచి రాత్రి 9గంటల వరకూ భక్తుల రద్దీని బట్టి ఆలయం తెరచి ఉంటుందన్నారు. యాత్రికులు స్నానాలు ఆచరించేందుకు పుష్కరిణిని శుభ్రం చేసి కొత్త నీరు పెట్టడమైనదన్నారు. పారిశుధ్యం, మెడికల్ క్యాంపు, బందోబస్తు నిమిత్తం సంబంధిత శాఖల అధికారులకు లేఖలు రాయడం జరిగిందని తెలిపారు.

అపార్‌తో తప్పని అవస్థలు

-ఆధార్ కేంద్రాల చుట్టూ ప్రదక్షిణలు
-ఉపాధ్యాయులపై అదనపు భారం

ఆధార్ కేంద్రం వద్ద క్యూకట్టిన విద్యార్థులు, వారి తల్లీదండ్రులు

ప్రజాశక్తి - గండేపల్లి

దేశవ్యాప్తంగా ప్రభుత్వ, ప్రయివేటు, కార్పొరేటు విద్యాసంస్థల్లో కేజీ నుంచి పీజీ వరకూ చదువుతున్న విద్యార్థులకు ఇకపై ఆధార్ తరహాలో ఆటోమేటెడ్ పర్మినెంట్ అకడమిక్ అకౌంట్ రిజిస్ట్రీ(అపార్)కార్డును ఇచ్చేందుకు కేంద్ర ప్రభుత్వం ఈ వ్యవస్థను ప్రవేశపెట్టింది. కేంద్ర ప్రభుత్వ ఆదేశాల అమలులో భాగంగా రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఈ ప్రక్రియకు శ్రీకారం చుట్టింది. కొత్తగా తీసుకొచ్చిన ఈ వ్యవస్థతో విద్యార్థుల తల్లీదండ్రులకు అవస్థలు తప్పడం లేదు. దీంతో ఆధార్ కార్డులో చేర్పులు, మార్పులు, ఇతర తేడాలను సరిచేసుకునేందుకు ఆధార్ కేంద్రాలకు క్యూ కడుతున్నారు. ముఖ్యంగా పాఠశాలలో రికార్డుల్లో ఉన్న విద్యార్థుల పుట్టిన తేదీలకు, ఆధార్ కార్డుల్లో ఉన్న తేదీలకు వ్యత్యాసం ఉండటంతో ఇటు పాఠశాలల యాజమాన్యాలు, అటు విద్యార్థుల తల్లీదండ్రులకు ఇబ్బందులు తప్పడం లేదు. మండలంలో ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాలలు 41 ఉన్నాయి. వీటిలో సుమారు 6,201 మంది విద్యార్థులు విద్యను అభ్యసిస్తున్నారు. అపార్ వ్యవస్థలో అధార్‌ను అనుసంధానం చేసే ప్రక్రియను ఉపాధ్యాయులకే అప్పగించారు. అయితే ఆధార్‌లో ఉన్న వివరాలకు, స్కూల్ రికార్డుల్లో ఉన్న వివరాలకు పొంతన లేకపోవడంతో ఈప్రక్రియ సజావుగా సాగడం లేదని ఉపాధ్యాయులు చెబుతున్నారు. ఇప్పటి వరకూ కేవలం 12 శాతం మాత్రమే నిర్దిష్టమైన వివరాలతో అపార్‌లో అనుసంధానం చేయడం జరిగిందని ఎంఇఒ వెల్లడించారు. పాఠశాలలకు చెందిన రికార్డుల ప్రకారం వివరాలను ఆధార్ కార్డులో మార్పులు, చేర్పులు చేసుకోవాల్సి రావడంతో విద్యార్థుల తల్లీదండ్రులు ఆధార సెంటర్ల వద్ద పడిగాపులు పడుతున్నారు. మండల వ్యాప్తంగా గండేపల్లి, మల్లేపల్లి, మురారి, తాళ్లూరు గ్రామాల్లో మాత్రమే ఆధార్ కేంద్రాలు ఉన్నాయి. విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా ఇతర ప్రాంతాల్లో ప్రత్యేకంగా ఆధార్ సెంటర్లను ఏర్పాటు చేసి ఈ సమస్యకు పరిష్కారం చూపుతున్నారని, అదేరీతిలో మండలంలో కూడా ప్రత్యేక ఆధార కేంద్రాలను ఏర్పాటు చేయడం ద్వారా విద్యార్థులు, వారి తల్లీదండ్రుల ఇబ్బందులు తొలగిపోయే అవకాశం ఉందని పరిశీలకులు భావిస్తున్నారు. దీనికితోడు ఆధార్‌ను అపార్‌లో అనుసంధానం చేసే ప్రక్రియను ఉపాధ్యాయులకు అప్పగించడం ద్వారా విద్యా ప్రమాణాలపై ప్రభావం పడుతుందనే అభిప్రాయం ఉపాధ్యాయుల నుంచి వ్యక్తం అవుతోంది. ఈ అనుసంధాన ప్రక్రియను నిర్వహించే బాధ్యతను ప్రయివేటు ఏజెన్సీలకు అప్పగించడం ద్వారా కొంతమేరకు ఇబ్బందులు తొలగిపోయే అవకాశం ఉందనే అభిప్రాయాలు వ్యక్తం అవుతున్నాయి. ఉపాధ్యాయులు, విద్యార్థులు, వారి తల్లీదండ్రులు పడుతున్న ఇబ్బందులు తమ దృష్టికి వచ్చాయని, ఆ ఇబ్బందులను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లడం జరిగిందని ఎంఇఒ కెహెచ్.నాయక్ తెలిపారు. త్వరలోనే ఈ ఇబ్బందులకు పరిష్కారం లభించే అవకాశం ఉందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.

సమస్యలపై కౌన్సిలర్ల ఏకరువు

ప్రజాశక్తి - పెద్దాపురం

సమస్యలపై మాట్లాడుతున్నకౌన్సిలర్లు

పట్టణ పరిధిలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై కౌన్సిల్ వేదికగా కౌన్సిలర్లు ఏకరువు పెట్టారు. మంగళవారం మున్సిపల్ కౌన్సిల్ సమావేశం ఛైర్‌పర్సన్ బొడ్డు తులసి మంగతాయారు అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా కౌన్సిలర్ ఆకుల కృష్ణబాపూజి మాట్లాడుతూ పట్టణ పరిధిలో మున్సిపల్, రెవెన్యూ ఖాళీ స్థలాల కబ్జా అవుతున్నాయని, తన వార్డులోని మున్సిపల్ స్కూల్ పక్కనే ఉన్న 13 సెంట్ల స్థలాన్ని స్కూల్ పిల్లలకు ఆటస్థలంగా తీర్చిదిద్దాలని, లేనిపక్షంలో ఆ స్థలం ఆక్రమణకు గురయ్యే ప్రమాదం ఉందన్నారు. కౌన్సిలర్ విజ్జపు రాజశేఖర్ మాట్లాడుతూ పాండవుల మెట్టపై శతాబ్ది పార్కు అభివృద్ధికి మున్సిపాలిటీ ద్వారా రూ.25 లక్షల కేటాయించినా అభివృద్ధి జరగలేదన్నారు. బొమ్మలకు రంగులేసి చేతులు దులుపేసుకున్నారని విమర్శంచారు. లైటింగ్, మరుగు దొడ్ల సక్రమంగా చేయలేదన్నారు. పట్టణ పరిధిలో పారిశుధ్యం మెరుగుపరిచేందుకు పారిశుధ్య సిబ్బందిని తిరిగి పనుల్లో పెట్టాలన్నారు. కౌన్సిలర్ ఎర్రా శ్రీను మాట్లాడుతూ పట్టణంలో కుక్కల బెడద తీవ్రంగా ఉందన్నారు. కౌన్సిలర్ పప్పల దుర్గారావు మాట్లాడుతూ మున్సిపల్ షాపుల ద్వారా ఆదాయం పెంచేందుకు అధికారులు కృషి చేయాలన్నారు. ఈ సమావేశంలో తులికి సత్యభాస్కరరావు, విడదాసరి రాజా పలు సమస్యలను అధికారుల దృష్టికి తీసుకొచ్చారు. ఈ సమావేశంలో వైస్ ఛైర్మన్లు నెక్కంటి సాయిప్రసాద్, కనకాల మహాలక్ష్మి, కమిషనర్ కెవి. పద్మావతి, మేనేజర్ జ్యోతిరాణి, డిఇఇ సూర్యప్రకాశరావు, ఎఇలు పాల్గొన్నారు.

అవయవదాతల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షురాలిగా ఫణిశ్రీ

ప్రజాశక్తి - సామర్లకోట

ఫణిశ్రీ

అఖిల భారత శరీర అవయవ దాతల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షురాలుగా సామర్లకోటకు చెందిన నూతల పాటి ఫణిశ్రీ ఎంపిక య్యారు. ఈ మేరకు వ్యవస్థాపక అధ్యక్షురాలు డాక్టర్ గూడూరు సీతామహాలక్ష్మి ఉత్తర్వులు ఇచ్చారనీ ఫణిశ్రీ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఫణిశ్రీ మాట్లాడుతూ మానవ శరీరంలో అవయవాల పనితీరు క్షీణించి, విఫలం చెంది అనేక మంది ప్రాణాలు కోల్పోతున్నారని, వైద్య విద్యార్థుల పరిశోధనలకు అవసరమైన శరీరాలు అందుబాటులోకి తీసుకురావడానికి, అవయవ దాన ప్రక్రియ కొరకు ఈ నెంబర్లకు 9059885289, 80088 40506, 9393813648, 8985368180 సంప్రదించాలని ఆమె కోరారు.

రహదారికి తాత్కాలిక మరమ్మతులు

ప్రజాశక్తి కథనానికి స్పందన

ప్రజాశక్తి - ప్రత్తిపాడు

మరమ్మతులు అనంతరం బాగుపడిన రోడ్డు

ఒమ్మంగి గ్రామం ప్రధాన రహదారికి అధికారులు ఎట్టకేలకు మరమ్మతులు చేపట్టారు. ఈ నెల 21న ఒమ్మంగి రహదారి దుస్థితిపై 'చెరువును తలపిస్తున్న రహదారి' అనే కథనాన్ని ప్రజాశక్తి ప్రచురించింది. ఈ కథనంపై స్పందించిన అధికారులు ఆ రహదారికి తాత్కాలిక మరమ్మతులను చేపట్టారు.

హామీలను అమలు చేయండి

ప్రజాశక్తి - పెద్దాపురం

కన్వీనర్ క్రాంతికుమార్

ఎన్నికల ముందు కూటమి నాయకులు ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని సిపిఎం మండల మహాసభ డిమాండ్ చేసింది. స్థానిక యాసలపు సూర్యారావు భవనంలో కేదారి నాగు అధ్యక్షతన జరిగిన మండల మహాసభలో ప్రజా సమస్యలను పరిష్కరించాలని తీర్మానించారు. స్థానిక ఏరియా ప్రభుత్వ ఆసుపత్రిని 100 పలకల ఆసుపత్రిగా అభివృద్ధి చేయాలని, పారిశుద్యాన్ని మెరుగుపరిచేందుకు అవసరమైన పారిశుధ్య సిబ్బందిని నియమించాలని, స్వచ్ఛమైన గోదావరి నీటిని అందించేందుకు మంచినీటి పథకం ఏర్పాటు చేయాలని, టిడ్కో గృహ లబ్దిదారులకు వెంటనే ప్లాట్లు అప్పగించాలని తీర్మాణించారు. ఈ మహాసభలో సిపిఎం జిల్లా కన్వీనర్ ఎం.రాజశేఖర్, జిల్లా కమిటీ సభ్యుడు కరణం ప్రసాదరావు, నీలపాల సూరిబాబు పాల్గొన్నారు.

మండల కన్వీనర్‌గా క్రాంతికుమార్

మండల కన్వీనింగ్ కమిటీని మహాసభ ఏకగ్రీవంగా ఎన్నుకుంది. మండల కన్వీనర్‌గా దారపురెడ్డి క్రాంతి కుమార్, కమిటీ సభ్యులుగా నీలపాల సూరిబాబు, సిరపరపు శ్రీనివాస్, కేదారి నాగు, స్నేహ ఏకగ్రీవంగా ఎంపికయ్యారు.

పంచాయతీలో అవకతవకలపై విచారణ

ప్రజాశక్తి - సామర్లకోట

మండలంలోని వేట్లపాలెం పంచాయతీలో అధికారులు విచారణ చేపట్టారు. గతంలో జరిగిన నిధుల అవకతవకలపై కొందరు లోకాయుక్తకు ఫిర్యాదు చేశారు. ఈ నేపథ్యంలో జడ్‌పి సిఇఒ వివిఎస్.లక్ష్మణ్‌రావు, జిల్లా ఆడిట్ అధికారి వై.సురేష్ బాబు ఇతర అధికారులతో కలసి విచారణ చేపట్టారు. గతంలో రెండుసార్లు విచారణ జరిపిన రికార్డులను ప్రవేశపెట్టక పోవడంతో పూర్తిస్థాయిలో విచారణ జరగలేదు. దీంతో ఈ విచారణలో పాల్గొన్న సర్పంచి చిల్లి వెంకటలక్ష్మి, మాజీ ఉప సర్పంచి వల్లూరి శ్రీనివాసు, పంచాయితీలో పనిచేసిన కార్యదర్శులు, ఫిర్యాదు దారుల నుంచి వాంగ్మూలాలను రికార్డ్ చేశారు. ఈ విచారణలో డిఎల్‌పిఒ ఎ.అన్నామణి, ఎంపిపి బొబ్బరాడ సత్తిబాబు, ఇఒపిఆర్‌డి ఎం.భైరవమూర్తి, పంచాయతీ కార్యదర్శి సునీల్‌కుమార్ పాల్గొన్నారు. ఈ విచారణ సమయంలో పూర్వపు రికార్డులు అందుబాటులో లేకపోవడంపై పలు అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి.

అనుమతులు లేకుండా బాణసంచా షాపులు

ప్రజాశక్తి - జగ్గంపేట

దీపావళి పండుగను పురస్కరించుకుని జగ్గంపేటలో అనుమ నియోజకవర్గంలో ఇప్పటికే బాణసంచా షాపులను ఏర్పాటు చేశారు. ఇప్పటికే పలువురు వ్యాపారస్తులు బాణసంచా దుకాణాల ఏర్పాటు కోసం దరఖాస్తులు చేసుకున్నారు అయితే నేటికీ సంబంధిత అధికారుల నుంచి అనుమతులు రాలేదు. అయినా వ్యాపారస్తులు జగ్గంపేట శివారు పుష్కర కాలువ వద్ద పలు దుకాణాలను ఏర్పాటు చేశారు. అనుమతులు లేకపోయినా నిర్వాహకులు దుకాణాలను ఏర్పాటు చేయడంపై పలు విమర్శలు వ్యక్తం అవుతున్నాయి. ఎటువంటి నిబంధనలను పాటించకుండా దుకాణాలను ఏర్పాటు చేయడాన్ని పలువురు తప్పుపడుతున్నారు. దీనిపై స్థానిక అగ్ని మాపక అధికారి లక్ష్మణరావును వివరణ కోరగా జగ్గంపేటలో బాణసంచా దుకాణాల ఏర్పాటుకు ఎటువంటి అనుమతులు రాలేదని తెలిపారు.

యోగ పోటీలకు తాళ్లరేవు హైస్కూల్ విద్యార్థి

ప్రజాశక్తి - తాళ్లరేవు

జాతీయ యోగ పోటీలకు ఎంపికైన యోగి

జాతీయస్థాయి యోగా పోటీలకు స్థానిక నామన వెంకాయమ్మ జెడ్‌పి హైస్కూల్ 9వ తరగతి విద్యార్థి వాతాడి యోగివిష్ణు రామ్‌కళ్యాణ్ ఎంపికైనట్లు హైస్కూల్ హెచ్‌ఎం. ఆశాలత తెలిపారు. ఈనెల 26, 27 తేదీల్లో నంద్యాలలో జరిగిన 37వ ఎపి స్టేట్ యోగాసన ఛాంపియన్‌షిప్ 2024 పోటీల్లో అండర్ 14 విభాగంలో యోగి తృతీయ స్థానం సాధించాడన్నారు. డిసెంబర్‌లో జార్ఖండ్‌లో ఇండియన్ యోగ ఫెడరేషన్ ఆధ్వర్యంలో జరగబోయే పోటీల్లో యోగి పాల్గొననున్నట్లు ఆమె తెలిపారు.

సమస్యలను పరిష్కరించుకోవాలి

ప్రజాశక్తి - గొల్లప్రోలు, సామర్లకోట, కరప

రీ సర్వే గ్రామ సభల్లో రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించుకోవాలని తహశీల్దార్ కెవివి.సత్యనారాయణ అన్నారు. మంగళవారం మండలంలోని చెందుర్తి గ్రామంలో రైతు సేవా కేంద్రం వద్ద రీ సర్వే గ్రామ సభ నిర్వహించారు. ఈ సందర్భంగా రైతులు, ప్రజలు పాల్గొని గ్రామంలో నెలకున్న పలు సమస్యలను అధికారుల దృష్టికి తీసుకొచ్చారు. సుమారు 250 దరఖాస్తులు వచ్చాయని తహశీల్దార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్‌ఎస్ డిటి ఎస్‌కెకె.మస్తాని, మండల సర్వేయర్ కేదారేశ్వర రావు, ఆర్‌ఐలు, విఆర్‌ఒలు పాల్గొన్నారు. సామర్లకోట మండలంలోని అచ్చంపేటలో పనసపాడు రీ సర్వే గ్రామ సభ జరిగింది. ఈ సభలో రైతుల నుంచి 83 అర్జీలు వచ్చినట్లు తహశీల్దార్ కె.చంద్రశేఖర్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమములో గ్రామ సర్పంచ్ వీరంరెడ్డి చిన్నబాబు, రీసర్వే డిప్యూటీ తహశీల్దార్ వై.శ్రీనివాస్, మండల సర్వేయర్ పి. సీతారామాచార్యులు, గ్రామ సర్వేయర్లు, రైతులు, గ్రామస్తులు పాల్గొన్నారు. కరప మండలంలోని యండమూరులో రీ సర్వే గ్రామ సభ జరిగింది. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ ఎస్.సత్యనారాయణ పాల్గొని రైతుల నుంచి వినతులు స్వీకరించారు. ఈ సందర్భంగా రైతులు, ప్రజల నుంచి 191 అర్జీలు వచ్చాయని తహశీల్దార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మారెళ్ల శివ, డిటి దుర్గాప్రసాద్, ఆర్‌ఐ పవన్, మండల సర్వేయర్ ఎస్.రూపావతి పాల్గొన్నారు.

నిబంధనలు అతిక్రమిస్తే చర్యలు తప్పవు

ప్రజాశక్తి - తాళ్లరేవు, కరప, సామర్లకోట

బాణసంచా విక్రయాల సమయాల్లో నిబంధనలు అతిక్రమిస్తే చర్యలు తప్పవని తహశీల్దార్ పి.త్రినాథరావు హెచ్చరించారు. మంగళవారం కోరంగి స్టేషన్ అడిషనల్ ఎస్‌ఐ సత్యనారాయణతో కలిసి ఆయన మండలంలోని నీలపల్లి, సుంకరపాలెం, తాళ్లరేవు ప్రాంతాల్లో ఏర్పాటు చేస్తున్న దుకాణాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయా దుకాణదారులతో మాట్లాడారు. ప్రభుత్వ నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని, ఎటువంటి ప్రమాదాలకు తావులేకుండా ఏర్పాటు చేయాలని అన్నారు. ఈ పర్యటనలో డిటి సూరిబాబు, మండల సర్వేయర్ సఫీ, స్థానిక విఆర్‌ఒ, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు. కరప మండలంలోని బాణసంచా తయారీ కేంద్రాలను అధికారులు పరిశీలించారు. మంగళవారం కరప ఎఎస్‌ఐ ఆర్‌వి.రమణమూర్తి, తహశీల్దార్ ఎస్.సత్యనారాయణ సంయుక్తంగా వేళంగి, నడుకుదురు గ్రామాల్లోని బాణసంచా తయారీ కేంద్రాలను పరిశీలించారు. తయారీ కేంద్రాల్లో నిబంధనల ప్రకారం నడుచుకోవాలని, బాల కార్మికులను పనిలో పెట్టరాదని ఆదేశించారు. ఈ పర్యటనలో ఆర్‌ఐ పవన్ కుమార్ పాల్గొన్నారు. సామర్లకోట మండలంలోని హుస్సేన్ పురం, వేట్లపాలెం, సామర్లకోట, పనసపాడు గ్రామాల్లో బాణాసంచా తయారీ కేంద్రాల్లో అధికారులు మంగళవారం విస్తృత తనిఖీలు చేపట్టారు. తహశీల్దార్ కొవ్వూరి చంద్రశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఈ తనిఖీల్లో భద్రత, నిబంధనలు అమలు చేయాలని ఆదేశించారు. కేంద్రాలు వద్ద ఇసుక, నీరు అందుబాటులో ఉంచాలని అన్నారు. ఈ తనిఖీల్లో అగ్నిమాపక అధికారి హరి జగన్నాథ్, సిఐ ఎ.కృష్ణ భగవాన్, లేబర్ అధికారులు, విఆర్‌ఒలు పాల్గొన్నారు.

ఘనంగా ధన్వంతరి జయంతి

ప్రజాశక్తి - పెద్దాపురం

నాయి బ్రాహ్మణ సేవా సంఘం ఆధ్వర్యంలో ధన్వంతరి జయంతిని ఘనంగా నిర్వహించారు. మంగళవారం స్థానిక నాయి బ్రాహ్మణ కాలనీ కమ్యూనిటీ హాలులో సంఘ అధ్యక్షులు కొమ్మన అమ్మన్న అధ్యక్షతన ఈ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా కార్యదర్శి తమ్మిరి శ్రీనివాస్ భారతీయ ప్రాచీన సమాజంలో వైద్యశాస్త్రంలో నాయి బ్రాహ్మణులు చేసిన సేవలను వివరించారు. ఈ వైద్య సేవల్లో ధన్వంతరి చేసిన కృషి మరువలేనిదన్నారు. ఈ సందర్భంగా ధన్వంతరి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సంఘ ఉపాధ్యక్షులు బయలుపూడి సూరిబాబు, సహాయ కార్యదర్శి పసుపులేటి నాగబాబు, కోశాధికారి బయలుపూడి త్రిమూర్తులు, సంఘ నాయకులు పెనుమర్తి ఆదినారాయణ, గుములి వెంకటరమణ పాల్గొన్నారు.

బలరామపురంలో టిడిపి సభ్యత్వ నమోదు

ప్రజాశక్తి - రౌతులపూడి

మండలంలోని బలరామపురంలో టిడిపి సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని సర్పంచ్ పైల సీత, ఎంపిటిసి సభ్యులు సోమరౌతు రవి మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా టిడిపి సభ్యత్వ నమోదు వల్ల కార్యకర్తకు జరిగే లాభాలను వివరించారు గ్రామంలో ప్రతి ఒక్కరూ టిడిపి సభ్యత్వం పొందాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో టిడిపి గ్రామ పార్టీ అధ్యక్షులు పైల నాయుడు, మాజీ సర్పంచ్ పైడ్రాజు, నాయకులు యాగదాస్ నాగేశ్వరరావు పాల్గొన్నారు.

శ్మశాన వాటికలో అభివృద్ధి పనులు

ప్రజాశక్తి - గొల్లప్రోలు

స్థానిక ఎస్‌సి పేటకు చెందిన స్మశాన వాటికలో అభివృద్ధి పనులు మంగళవారం ప్రారంభం అయ్యాయి. గత ప్రభుత్వ పాలనలో శ్మశాన వాటికలో భూమిని ఎత్తు చేసేందుకు స్టేట్ ఫైనాన్స్ కార్పొరేషన్ నుంచి రూ.5 లక్షలు మంజూరు అయ్యాయి. ఎన్నికల ముందు పనులు ప్రారంభించారు. అయితే ఎన్నికల కోడ్ అమలులోకి రావడంతో పనులను నిలిపివేశారు. తిరిగి సంబంధిత అభివృద్ధి పనులను మంగళవారం నుంచి ప్రారంభించారు.

స్వచ్ఛందంగా గుంతలు పూడ్చివేత

ప్రజాశక్తి - పెద్దాపురం

పెద్దాపురం నుంచి రాయ భూపాలపట్నం వెళ్లే రహదారిలో పడిన గుంతలను టిడిపి నాయకులు, కార్యకర్తలు స్వచ్ఛందంగా పూడ్చివేశారు. రహదారి గుంతల మయం కావడంతో ప్రయాణికుల ఇబ్బందులను దృష్టిలో పెట్టుకుని వారు వ్యక్తిగతంగా ఎవరికి తోచిన రీతిలో వారు నగదును సమకూర్చి శ్రమదానంతో స్వచ్ఛందంగా గుంతలు పూడ్చారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు మన్యం ప్రసన్నకుమార్, కల్తూరి శ్రీను, పెనుమర్తి దొరబాబు, సోమనాథ్ పాల్గొన్నారు.

దొమ్మేటి వెంకటరెడ్డి విగ్రహం ఆవిష్కరణ

ప్రజాశక్తి - రౌతులపూడి

మండలంలోని ఎస్‌ఎస్.పట్నంలో శెట్టిబలిజ సంఘం నాయకులు చిన్ని సూరిబాబు ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన దొమ్మేటి వెంకటరెడ్డి విగ్రహాన్ని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్, ఎంఎల్‌ఎ వరుపుల సత్యప్రభ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మంత్రి సుభాష్ మాట్లాడుతూ తొలిసారిగా రాజకీయాల్లోకి వచ్చి ఎంఎల్‌ఎగా గెలిచిన తనకు మంత్రి పదవి ఇవ్వడం ద్వారా ఆయన బీసీలకు ఏవిధంగా ప్రాధన్యత ఇస్తున్నారో గమనించాలన్నారు. శెట్టి బలిజల అభివృద్ధికి దొమ్మేటి వెంకటరెడ్డి చేసిన సేవలను ఆయన గుర్తు చేశారు. ఎంఎల్‌ఎ వరుపుల సత్యప్రభ సభలో మాట్లాడుతుంగా వేదిక ఒక్కసారిగా ఊగిపోవడంతో మంత్రి క్రిందకు పడిపోయే క్రమంలో భద్రత సిబ్బంది ఆయనను పట్టుకోవడం ఆయనకు ప్రమాదం తప్పింది. ఈ సందర్భంగా స్థానికులు రహదారి నిర్మాణం, బిఎస్‌ఎన్‌ఎల్ టవర్ మంజూరు చేయాలని వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో డిఆర్‌డిఎ పీడీ శ్రీరమణి, ఎంపిపి గంటిమల్ల రాజ్యలక్ష్మి, స్థానిక నాయకులు పైల సాంబశివరావు, మాజీ సర్పంచ్ లాలం అప్పలనాయుడు., ఎస్ మౌళి పాల్గొన్నారు.

ప్రణాళికాబద్ధంగా గ్రామాల అభివృద్ధి

ప్రజాశక్తి - సామర్లకోట

శిక్షణ పొందిన అధికారులు, ఉద్యోగులు గ్రామాల అభివృద్ధికి ప్రణాళికాబద్ధంగా కృషి చేయాలని సామర్లకోట విస్తరణ శిక్షణా కేంద్రం ప్రిన్సిపల్ జె.వేణుగోపాల్ పిలుపునిచ్చారు. స్థానిక విస్తరణ శిక్షణ కేంద్రంలో జరుగుతున్న రెండో రోజు శిక్షణ పూర్తి చేసుకున్న అధికారులకు ముగింపు సందర్భంగా సర్టిఫికెట్లను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శిక్షణను సద్వినియోగం చేసుకుని గ్రామాల అభివృద్ధికి కృషి చేయాలని అన్నారు. ఇప్పటివరకూ 181 మందికి శిక్షణ ఇవ్వడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో శిక్షణ కేంద్రం వైస్ ప్రిన్సిపల్ కర్నుృష్ణమోహన్, ఎపిఎస్‌ఐఆర్‌డి జెడీ జి.రమణ, శిక్షణ కేంద్రం ఫ్యాకల్టీలు నిహారిక, వి.ప్రసాద్, శ్రీనివాస్, ఆంజనేయులు, చక్రపాణి, కంప్యూటర్ ఆపరేటర్ మొహిద్దిన్ రాజా తదితరులు పాల్గొన్నారు.

ఇసుక అక్రమ రవాణాను అరికట్టాలి

పజాశక్తి - తాళ్ళరేవు

ప్రభుత్వం నుంచి ఎటువంటి అనుమతులు లేకుండా ఇసుక ర్యాంపులు నిర్వహిస్తూ అక్రమాలకు పాల్పడుతున్న అధికార పార్టీ నాయకులపై చర్యలు తీసుకోవాలని వైసిపి మండల అధ్యక్షులు కాదా గోవింద్ కుమార్ డిమాండ్ చేశారు. పిళ్ళంక, గోవలంక పరిసర ప్రాంతాల నుంచి ఇసుకను పడవల ద్వారా అక్రమంగా తరలించి కోరంగి, తాళ్లరేవు పంచాయతీల పరిధిలో అధికార పార్టీ నాయకులు ఇసుక ర్యాంపులు ఏర్పాటు చేసి అక్రమ వ్యాపారం చేస్తున్నారని ఆయన ఆరోపించారు. వీటిపై చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేసినట్లు మంగళవారం విలేకరులకు తెలిపారు.

నడకుదురు పాఠశాలలో కాలుష్యరహిత దీపావళి

కరప : నడకుదురు ప్రాథమిక పాఠశాలలో బాల, బాలికలచే కాలుష్యరహిత దీపావళి సంబరాలు నిర్వహించినట్లు హెచ్‌ఎం వాకాడ వెంకటరమణ తెలిపారు. మంగళవారం పాఠశాలలో విద్యార్థినీ, విద్యార్థులకు పర్యావరణ పరిరక్షణ కోసం వివరించి దీపావళిని శబ్ద, కాలుష్య రహిత బాణసంచాతో మట్టి ప్రమిదలను వినియోగించి దీపావళిని జరుపుకున్నారు.

కాంట్రాక్ట్ ఉద్యోగి సస్పెన్షన్

ప్రజాశక్తి - శంఖవరం

అన్నవరం దేవస్థానం వాటర్ వర్క్స్ విభాగంలో విధులు నిర్వర్తిస్తున్న కాంట్రాక్ట్ ఉద్యోగి ఎం.ఎమ్.గురవయ్యను దేవస్థానం ఇఒ కె.రామ చంద్రమోహన్ సస్పెండ్ చేశారు. సోమ వారం సాయంత్రం అసిస్టెంట్ కమిషనర్ సిహెచ్.రామ్మోహన్‌రావు సమక్షంలో తోటి ఉద్యోగులు ఉండగానే ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ రామకృష్ణను ఏకవచనంతో పిలవడంతోపాటు, పరుష పదజాలంతో దుర్భాషలాడమే కాకుండా, ప్లాస్టిక్ కుర్చీతో దాడి చేయబోయాడని ఇఇ చేసిన ఫిర్యాదుతో ముందస్తుగా చర్యల్లో భాగంగా గురవయ్యను సస్పెండ్ చేశారు.

ఆర్‌ఐ కుటుంబానికి పరామర్శ

ప్రజాశక్తి - ఏలేశ్వరం

మాతృ వియోగం పొందిన ఏలేశ్వరం మండల ఇన్‌ఛార్జ్ ఆర్‌ఐ అవసరాల కిషోర్ కుటుంబాన్ని మాజీమంత్రి ముద్రగడ పద్మనాభం మంగళవారం పరామర్శించారు. ఈ కార్యక్రమంలో పైల అబ్బు, మధు, సూర్యప్రకాష్‌రావు, అడ్వకేట్ అవసరాల దేవి పాల్గొన్నారు.

CHANGE OF NAME

I, SUBRAHMANYAM DINTAKURTI, S/o. NARAYANA, D.No. 79-18-18/1, Omkar Street, Tilak Road, Rajahmundry Urban, E.G.District, A.P. I have changed my name from **DENTAKURTHI SUBRAHMANYAM** (Old Name) to **SUBRAHMANYAM DINTAKURTI,** (New Name). Hence forth Iam being called **SUBRAHMANYAM DINTAKURTI,** S/o. Narayana for all purpose.

సర్టిఫికెట్లు పోయినవి

అల్లూరి జిల్లా, రాజవొమ్మంగి మండలం, జడ్డంగికి చెందిన ముంగారి ఆశిష్ పాల్, తండ్రి: శ్రీనివాసరావు అనే నాకు చెందిన పదో తరగతి మార్కులు జాబితా నెంబర్: 2008135352 మరియు ఇంటర్ మార్కులు జాబితా నెంబర్: 2203228278, ఒరిజినల్ సర్టిఫికెట్లు 21-10-2024వ తేదీన జిరాక్స్ నిమిత్తం ఏలేశ్వరం బాలాజీ చౌక్ సెంటర్‌కు తీసుకురాగా పోయినవి. ఆచూకీ తెలిసినవారు ఈ దిగువ చిరునామాకు తెలియజేయగలరు.

ముంగారి ఆశిష్
తండ్రి: శ్రీనివాసరావు, జడ్డంగి
రాజవొమ్మంగి మండలం
సెల్: 94928 28081

In the Court of the Hon'ble IInd Addl. Dist. Court, Amalapuram
I.A. No. 634 of 2024 in
O.S. No. 12 of 2024

Between:
1. Gottumukkala Venkata Sathya Siva Durga Deepak Chakravarthy, S/o. Prabhakar, D.No. 4-2-1, KNF Road, Amalapuram.
2. Gottumukkala Sravani, W/o. Venkata Sathya Siva Durga Deepak Chakravarthy, D.No. 4-2-1, KNF Road, Amalapuram.
...Petitioners/ Plaintiff
Vs
Veerabhadra Sri Ravikanth, S/o. Veerabhadra Janardhan Gupta, Hindu, Doctor, age 43 years, D.No. 5-193/102, Kamanagaruvu, Amalapuram Rural Mandal - 533 201
...Respondent/ Defendant

The above named petitioners/ plaintiffs has instituted the above I.A. No. 634 of 2024 seeking attachment of property and O.S. No. 12 of 2024 for recovery of the suit amount against you, and the same stands posted **to 29-11-2024 at 10.30 AM** for your appearance. You are hereby required to appear personally or through advocate attend before this Hon'ble Court at 10.30 AM and file your objections if any, failing which the matter will be heard and determined in your absence exparte as per Law.

//By the orders of the Hon'ble Court//
D.V.V.S.MURTHY
Amalapuram — Advocate, Amalapuram
Dt.19-10-2024 — Cell: 9848344577

మహారాజశ్రీ పిఠాపురం అదనపు జూనియర్ సివిల్ జడ్జివారి కోర్టులో
E.P.34/2023 in O.S. 262/2019
Between
తమిలిశెట్టి భవానిరెడ్డి ... **వాది / DHr**
మరియు
కోశెట్టి అప్పారావు ... **ప్రతివాది / JDr**
To
కోశెట్టి చిన అప్పారావు @ అప్పారావు, S/o. అమ్మోరు, 60 సం॥లు హిందు, C/o. ఆర్. సుచరిత, డోర్ నెం. 69-1-29/2, 1వ అంతస్తు, గణపతి వైన్స్ వెనుక, దేవి నగర్,-2, న్యూ గైగోలుపాడు, కాకినాడ, కాకినాడ రూరల్ మండలం

పై నెంబరు E.P. గ్రంధమునకు సంబంధించి JDr యొక్క అప్పియరెన్స్ నిమిత్తం **ది. 5-11-2024**వ తేదీ వాయిదాగా అయి ఉన్నది. కాబట్టి మీరు ఆ రోజు **ఉదయం గం.10.30 ని॥లకు** శ్రీ కోర్టువారి ఎదుట స్వయముగా గాని, లేదా మీ అడ్వకేట్ ద్వారా గాని శ్రీ కోర్టువారి ఎదుట హాజరై మీరు సంజాయిషీ దాఖలు చేసుకొనవలెను. లేని యెడల మీకు పరోక్షముగా తీర్మానించబడునని తెలియ జేయడమైనది.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వులను అనుసరించి)
కాకినాడ — **R.V. Ramana Rao,**
28-10-2024 — Advocate, Pithapuram

ప్రకటన

ఇందుమూలముగా యావన్మందికి తెలియజేయునది ఏమనగా నా క్లయింటు Kolli Visalakshmi, W/o.(Late) Kolli Koteswara Rao, SBI Colony, Rajendra Nagar, కాకినాడ నివాసి, ఇచ్చిన వివరణ ప్రకారం ది.15-10-2024వ తేదీన ఉదయం సుమారు 10 గంటల సమయంలో నా క్లయింటు వారి ఇంటి నుండి రమణయ్యపేటలో గల సబ్ రిజిస్ట్రార్ ఆఫీసుకు ఆటోలో వెళుతున్న సమయంలో ఆమె చేతిలో ఉన్న చందన బ్రదర్స్ చేతి సంచి మార్గ మధ్యలో ఎక్కడో పోయినది. ఆ సంచిలో వారి యొక్క భర్త గారు అయిన (Late) Kolli Koteswara Rao గారికి చెందిన కాకినాడ రూరల్ మండలం, రామేశ్వరం గ్రామ పంచాయతీకి చెందిన పాత సర్వే నెం.62/1, టౌన్ సర్వే నెం.64/2లో గల ఖాళీ స్థలం చ.గ.318లు యొక్క ఒరిజినల్ దస్తావేజు నెం.1876/1988 మరియు ఇతర కాగితాలు వున్నవి. వాటి గురించి ఆమె ఎంత వెదికినా దొరకలేదని తెలియ జేసినారు. ఆ ఒరిజినల్ దస్తావేజులు వారికి ముఖ్యమై వున్నందున ఇది ఎవరికైనా దొరికిన యెడల ఈ క్రింది అడ్రసుకు అందజేయవలసినదిగా కోరుచున్నాను.

విడియాల శివప్రసాద్, అడ్వకేట్
మెయిన్‌రోడ్, రాయుడుపాలెం, కాకినాడ రూరల్ మండలం.
కాకినాడ
తేది:29-10-2024 — సెల్: 99487 51642

మహారాజశ్రీ ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టు, రాజమహేంద్రవరం
O.S. No. 884/2022

Between:
State Bank of India, R.A.S.M.E.C.C.C. & S.A.R.C., Danavaipeta, Rajahmundry, Rep. by its Manager, S.A.R.C. wing
...Plaintiff
AND
Pedaprolu Satyaveni Durga, D/o. V.Venkateswara Rao, D.No. 19-3-14, Ramachandrarao peta, Rajahmundry, East Godavari District ***...Defendant***

పై నెంబరు దావాలో రెస్పాండెంటు అయిన మీకు కోర్టు ద్వారా ఎన్నిసార్లు సమన్లు/ నోటీసులు పంపినా మీరు వాటిని తీసుకోకుండా ఉద్దేశ్యపూర్వకంగా త్రిప్పి వేయుచున్నారు. కావున **ది. 08-11-2024 సం॥రం తేదీ ఉదయం 10.30 ని॥లకు** మీరు స్వయంగా గాని, లేదా ప్లీడరు గారి ద్వారా గాని పై కోర్టు వారి ఎదుట హాజరు అయ్యి సదరు పై దావాలో మీ ఆక్షేపణలను తెలుపుకొనవలెను. లేనియెడల సదరు దావాను మీకు పరోక్షముగా శ్రీ కోర్టు వారు తీర్మానించెదరు.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)
డి.సుజాత, అడ్వకేట్
రాజమండ్రి — ప్రకాష్‌నగర్, రాజమండ్రి
29-10-24 — సెల్:8317648715